Don't share these files in any website www.bestsocialteacher.com


# డే వైజ్ టెస్ట్స్– సాంఘిక శాస్త్రం – పదవ తరగతి తె. మీ
## డే – 4 14-04-2020
## పాఠం 14: ప్రపంచ యుద్ధాల మధ్య ప్రపంచం 1900-1950 పార్ట్ II.

25

1. సరికాని జతను గుర్తించి జవాబు పత్రంలో వ్రాయండ ½M
ఎ) హిట్లర్ జర్మనీకి చాన్సలర్ పదవి చేపట్టుట- 1932 బి) కొమ్మింటర్న్ ఏర్పాటు – 1919
సి) USSR ప్రణాళికా బద్ద ఆర్థిక విధానం ప్రారంభం – 1928 డి) USSR ఏర్పాటు - 1924
2. రూజ్ వెల్ట్ న్యూఢీల్ విధానం ½ M
ఎ) మాంధ్యానికి గురైన వారికి పునరావాసం బి) ఆర్థిక సంస్థల సంస్కరణ సి) ..........?
3. "*వారికి ఆ నీడ తగలనివ్వవద్దు*". అని చెబుతున్న ఈ గోడ పత్రికలో "ఆ నీడ" దేనిని సూచిస్తుంది? ½ M





4. జర్మన్ గణతంత్ర సమాఖ్య : USA: : ..........?....... : USSR ½ M
5. తప్పుగా ఉన్న దానిని గుర్తించి వ్రాయండి.
*చర్చిల్, రూజ్ వెల్ట్, స్టాలిన్, హిట్లర్* ½ M
6. రెండవ ప్రపంచ యుద్ధానికి తక్షణ కారణమేమి? ½ M
7. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత అగ్ర రాజ్యాలుగా ఆవిర్భవించిన దేశాలు ఏవి? 1M
8. ఎనేబ్లింగ్ చట్టం అనగానేమి? 1M
9. "*ఒక జాతిని కాపాడటంలో అన్నిటి కంటే స్థిరమైన అంశం మహిళయే....*"
ఈ వాఖ్యలను చేసినదెవరు? 1M
10. క్రింది చిత్రములోని వ్యక్తిని గుర్తించి, క్రింది పేర్కొన్న వాక్యములలో అతనికి సంబంధించినవి జవాబు పత్రములో వ్రాయండి. 1M



a) *ఇతడు రష్యాలోని బోల్షివిక్ విప్లవానికి నాయకత్వం వహించాడు.*
b) *ఇతడు రష్యాలో భూ పంపిణీ, పరిశ్రమల బ్యాంకుల జాతీయకరణ చేపట్టాడు.*
c) *ఇతడు రష్యాలో ప్రణాళికా బద్ద ఆర్థిక వ్యవస్థ ఏర్పాటుకు కారకుడు.*
d) *వేగవంతమైన పారిశ్రామికీకరణ మరియు వ్యవసాయంలో భూముల ఏకీకరణ అనే విధానాలను ఇతను అమలు పరిచాడు.*

11. క్రింది చారిత్రక సంఘటనలను అవి జరిగిన కాలక్రమాన్ని అనుసరించి సరైన క్రమంలో వ్రాయండి
*గొప్ప ఆర్థిక మాంద్యం, రక్తసిక్త ఆదివారం, మొదటి ప్రపంచ యుద్ధం, బోల్షివిక్ విప్లవం* 1M
12. ఆర్థిక మాంధ్య ప్రభావం నుండి తప్పించుకున్న దేశమేది? ఎలా? 1M
13. భారతదేశంలో నేడు అమలవుతున్న సంక్షేమ పథకాలను పేర్కొనుము. 2M
14. హారీ ట్రూమన్ మాటల్లో , "*యుద్ధం వలన మనం ప్రపంచంలో కెల్లా అత్యంత శక్తిమంతమైన దేశంగా ఆవిర్భవించాం. చరిత్ర మొత్తంలో ఇంతటి శక్తివంతమైన దేశం మరొకటి లేదు.*" రెండవ ప్రపంచ యుద్ధం అమెరికా తన క్లిష్టమైన ఆర్థిక స్థితి నుండి బయట పడి అభివృద్ధి చెందేటట్లు సహాయపడింది.
వ్యాఖ్యానించుము. 2M

**15.** క్రింది పటమును చదివి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము **2M**




*a) జపాన్ నియంత్రణలో గల రెండు దేశాల పేర్లు వ్రాయండి.*

*b) డచ్ ఈస్టిండీస్ ను ప్రస్తుతం ఏ పేరుతో పిలుస్తున్నారు?*

**16.** క్రింది కాల పట్టికను చదివి దిగువ ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము. **2M**




*a) రెండవ ప్రపంచ యుద్ధంలోకి ఆలస్యంగా ప్రవేశించిన దేశమేది?*

*b) రెండవ ప్రపంచ యుద్ధం తరువాత వైమర్ రిపబ్లిక్ గా మారిన దేశమేది?*

**17.** క్రింది ప్రదేశాలను మీకివ్వబడిన ప్రపంచ అవుట్ లైన పటములో గుర్తించండి. **2M**

a) ఆష్విట్జ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసిన దేశం

b) భూముల ఏకీకరణను అమలు పరిచిన దేశం.


c) న్యూఢీల్ విధానాన్ని అమలు పరిచిన దేశం.

d) చర్చిల్ ఈ దేశ ప్రధాని.

**18.** జర్మనీలో నాజీ పార్టీ ఉన్నతిని వ్రాయుము? **4M**

**19.** USSR ను శక్తివంతమైన దేశంగా మలచుటలో స్టాలిన్ పాత్రను ఏవిధంగా ప్రశంసించగలవు? **4M**

Don’t share these files in any website www.bestsocialteacher.com



www.bestsocialteacher.com

Don't share these files in any website www.bestsocialteacher.com

# BEST SOCIAL TEACHER WHATSAPP GROUP

## బెస్ట్ సోషల్ టీచర్ వాట్సాప్ గ్రూపు నియమాలు

- పాఠశాల సమయంలో బెస్ట్ సోషల్ టీచర్ గ్రూపులో పోస్టులు చేయరాదు.
- గ్రూపులో వ్యక్తిగత చాటింగ్ చేయరాదు. అసంబద్ధ స్టిక్కర్లు పంపరాదు. (మీరు వ్యక్తిగత సెలవులో ఉన్నప్పటికీ పాఠశాల పనివేళలలో గ్రూపులో పోస్టింగ్స్ చేయరాదు)
- మన గ్రూపు సాంఘిక శాస్త్ర విషయచర్చకు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులతో మాత్రమే ఏర్పరచబడినది. ఇతర సబ్జక్టులవారిని చేర్చమని కోరరాదు. చేర్చరాదు.
- గ్రూపులో చేరదలచుకున్నవారు అడ్మిన్ వాట్సాప్ నెంబరుకు మాత్రమే తమ వివరములను (పేరు, పనిచేసే పాఠశాల, మండలం, జిల్లా) వాట్సాప్ సందేశం రూపంలో పంపవలెను. గ్రూపులో యాడింగ్ రిక్వెస్టు పంపరాదు. ఉపాధ్యాయినిలను వారి వ్యక్తిగత సమ్మతి లేకుండా గ్రూపులో చేర్చలేము.
- అడ్మిన్ నెంబరు 9492146689 ను మీ ఫోన్ కాంటాక్ట్ లలో సేవ్ చేసుకొనవలెను. (ముఖ్యమైన సందేశములు మీకు వ్యక్తిగతంగా పంపే నిమిత్తం.)
- గ్రూపు సభ్యులందరూ తాము సబ్జక్టులో తయారు చేసిన లేదా సేకరించిన అంశములను గ్రూపు సభ్యులతో పంచుకోవాలి. కేవలం స్వీకర్తలుగా ఉండరాదు.
- గుడ్మార్నింగ్, పండుగ శుభాకాంక్షలు, వ్యక్తిగత ఫోటోలు వంటివి గ్రూపులో పంపరాదు.
- వ్యక్తిగత దూషణలకు దిగరాదు. వ్యర్ధ వాదనలు చేయరాదు.
- మీవంతుగా సబ్జెక్టు పరంగా మీ పాఠశాలలో చేసిన ఏ విషయమునైననూ పంచవచ్చు.
- సబ్జెక్టు విషయములు తప్ప ఇతర విషయములు ఏవీ పోస్టు చేయరాదు.
- యూనియన్ మెసేజ్లు, అడ్వర్టైజ్ మెంట్లు, మూఢనమ్మకాలు గ్రూపులో పంచరాదు.
- సబ్జెక్టు సందేహములు మాత్రమే పోస్టు చేయవలెను. సబ్జక్టులో సందేహములను నిష్ణాతులైన సభ్యులెవరైనా నివృత్తి చేయవచ్చు. కేవలం అడ్మిన్ మాత్రమే స్పందించాల్సిన పనిలేదు.
- వివిధ మతాలు, కులాలు, రాజకీయ పార్టీలను కించపరిచేలా మరియు ప్రభుత్వ విధానాలను, నాయకులను విమర్శిస్తూ సందేశాలు, వ్యాఖ్యలు చేయరాదు. ఇతరులు పంపే ఫార్వార్డింగ్ మెసేజ్లు సరైనవో కావో తెలియకుండా మన గ్రూపులో ఫార్వార్డ్ చేయరాదు.
- సబ్జెక్టుకు సంబంధించి మీరు గ్రూపులో షేర్ చేసే ప్రతీ ఫోటోకు, వీడియోకు వివరణ చేర్చవలెను.
- గ్రూపు నియమాలు పాటించని వారిని వెంటనే తొలగించుట జరుగును. దీనిపై అడ్మిన్ దే తుది నిర్ణయం. మీరు వాట్సాప్ నెంబరు మార్చుకున్నప్పుడు, గ్రూపును విడిచేటప్పుడు అడ్మిన్ కు తెలియపరచవలెను. లేనట్లయితే మరలా చేర్చే అవకాశాన్ని కోల్పోతారు. పదవీ విరమణ పొందే వారు అడ్మిన్ కు తెలియపరిచి వైదొలగాలి. మరలా చేర్చకుండా ఉండేందుకు.


https://www.bestsocialteacher.com/

FOR LATEST UPDATES IN SOCIAL STUDIES JOIN IN

**BEST SOCIAL TEACHER**

**WHATSAPP GROUP**

TO JOIN IN GROUP SEND YOUR DETAILS TO

**GROUP ADMIN**

**KSV KRISHNA REDDY, GHM,**

**ZPHS, GANTI, EAST GODAVARI**

**ADMIN NO. 9492146689.**

సాంఘిక శాస్త్రం సమున్నతం